

# మని+షి=మనిషి

పురాణపండ రంగనాథ్

సాయంత్రం—

మనిషి మనసులోని మనిషిని మేలు కొలిపి అభినయం చేయమని ప్రోత్సహించే సూత్రధారి.

రాబోయే చీకటి కాంతకు ఆహ్వానం పలుకుతోంది పశ్చిమదిక్కాంత కర్పూరం వెలిగించి—

నగరంలో సాయంత్రం — నాగరికత రంగుల్లో నడిచిపోతున్న సోకం, వల్ల త్రాచువలె మెరుస్తున్న తారురోడ్డు, రోడ్డు సాగిసాగి కంకరరోడ్డులో కలిసిపోయింది. అక్కడ అస్తమిస్తూన్న సూర్యుడికన్న యెర్రగ మండుతున్న కంకర రోడ్డుప్రక్క పెంటకుప్పలు మనిషి మహానానికి నిదర్శనాలు. దోమలు జనాభా సమస్యలేకుండ పురుళ్లు పోసుకొంటున్న అప్పత్రులు.

అప్పత్రులకు కొంచెం దూరంగా రావి చెట్టు, రావిచెట్టుకు యెదురుగా తొట్లు కవతల బండలు.

ఆ తూపా, ఆగాలి తనవేసనీ, సొంతం చేసుకొనే శక్తి ఉందని యే కలుపుమొక్కనూ యెదగనీయక వేళ్ళు పాతుకుని విస్తరించింది రావిచెట్టు.

తన నాశ్రయించిన పశువుకు ఆశ్రయ మిచ్చినట్లే యిచ్చి నాటి ఖర్మానికి అవే పోతాయని కాబోలు ఆకులు రాల్చేసింది— పరోపకారానికి ఉపకరిస్తున్నాయని చేతులు పరుక్కునే మహామభావుడిలా,

రావిచెట్టు కొమ్మకు మాపికలు వేసిన, మాసినబట్ట ఊయల, ఊయలలో ఆద మరిచి నిద్రపోతున్న పసిజీవి ... అనుభవించిన ఆనందానికి ప్రతిఫలంగా పుట్టి అనుభవాలలో పెరుగుతున్న ప్రాణి.

కొమ్మక్రింద, కొంచెం దూరంలో గోనె పట్టామీద ఒకామె పడుక్కొని మూల్గుతున్నది—కష్టాల్లోకూడా కామవు తప్పదని.

ఆమెకు కొంచెం దూరంలో మంచెకి గోనెపట్టామీద ముడుచుకొనివున్న మనిషి పడుకొన్నాడు. బాణంవలె వంగిన ప్రక్క యెముకలు, వెన్నెముకపూసలు అతనివే... పెరిగిన గెడ్డాన్ని దువ్వుకుంటూ విడని చిక్కులాంటి జీవితంగురించి విసుగు కొంటున్నాడు.

అతడికి యెదురుగా రావిచెట్టువేరుకు కట్టేసిన కుక్కపిల్ల నిలబడి వాలుకతో గాలి పీలుస్తున్నది. అది మధ్యమధ్య యజమానిని, యజమానురాలినీ చూస్తూ మట్టిని వాసన చూస్తోంది.

గోనెపట్టాలో చుట్టి కట్టిన పొట్ట గిల్లుగిన్నెలు, చింపిరి గుడ్డలు రావి మొదలులో విశ్రాంతి తీసుకొంటున్నాయి. వారి ఆ సామగ్రి వాళ్ళజీవితం 'సంచార జీవి మనిషి' అని చాటి చెప్తున్నాయి. ఆ ప్రాచీన సత్యం చాటి చెప్పడమే వాటి బ్రతుకుకు సార్థకత. అప్పటినుండి యిప్పటివరకు యెప్పటివరకూ ఉనికా సంఘర్షణలో మనిషి భాగస్వామి అనుకొనే టందుకు వాళ్ళు వకరణాలు.

గోని పట్టామీది ఆమె మూల్గుతూ ఆకాశం వైపు, ఆకాశంమీద రక్తవర్ణం వైపూ చూస్తున్నది—పెదువులో రక్తం వేస్తున్న ఉరకలు ఉరికిపోవాలని యత్నం కాబోంది.ఆమె మాటి మాటికి రోడ్డు వైపు, ఊయల లోనికి ఆశగా చూస్తోంది.

రోడ్డుమీద ... నాగరికత కార్లలో, రిక్షాల్లో, సైకిళ్లమీద; వయ్యారుల నడకల హొయలలో అందంగా, ఆనందంగా నాట్యంచేస్తోంది.

ఉన్నట్టుండి—గోని పట్టామీద అతడు లేచి కూర్చున్నాడు. రోడ్డువైపుచూచి గెడ్డం పీక్కున్నాడు.

'నాయాల్ది! యింకా నాలేదు—యేడకు పోయిందో ముండ—' అని రోడ్డువైపు మరలచూచి పడుకొన్నాడు. యజమాని లేవడం తనదగ్గరకు రాకుండా పడుకోవడం చూచి కుక్కపిల్ల బాధగా మూల్గింది.

అతడు మరల లేచాడు—'నాయాల్ది! దయా దాక్షిణ్యం యే పట్టానా లేదు...ఆ కుక్కగుంట మూడెట్టా గిలగిల లాడుతుందో? నాయాల్ది' అని గొణుక్కొని మరల పడుక్కొన్నాడు మత్తుగా.

సన్నగా మూలుగుతున్న ఆమెకీమాటలు వినిపించాయి. నాలుగురోజులుగ నాగడానికి ముక్కైనా కంజిలేదు. మడిసి బ్రతుకుందనే

ధ్యాస లేకుండా ఆ కుక్కపిల్లకోసం మొగుడు పడుతున్న బాధ ఆమెకు బాధగానే ఉంది.

'గడించుకొన్న దుడ్డు తాగేపోతే యీడా పాణాలున్నాయనుకొంటివా'— ఆమె నీరసంగానే అంది కోపంగా.

'ఏంటదే— నేను తాగానా! యేడు సెప్పాడే? నాయాల్డి —యియ్యాల కూలే లేదాయె'— పెళ్ళాన్కి సమాధానంతో పాటు సమాధాన పర్చాలనే ధ్యాస కనబడుతోంది.

'ఈ యాపాలకేంలే—తెచ్చిన దంతా మందయ్య కొట్టుకాడ గనుల్లోపోసే పిళ్ళకిత్తావ్—పైగా అనువు యెడ్తావ్— ఆళ్ళు నా పాణాలు తీత్తున్నారు'—ఆమె మూల్గుతూ, ఆయాసంగా, కసిగా అంది. అతడులేచి తూలుతూ ఆమెదగ్గర కొచ్చాడు. కుక్కపిల్ల తోక ఆడిస్తోంది.

'తిత్తే తినేదే—నాయాల్డి —నత్తే సినా ముఖం తెల్దా—' అతడు ఆమె పక్కలో కూర్చున్నాడు. నాలుగు రోజులనుండి ఆమె పడుతున్న ప్రసవవేదనకు జాలిగా చూచా డతడు. అదే ఆమెకు ఊరట— ఊపిరి... నొప్పులు అరంభమై మధ్య మధ్య వస్తున్నాయి కాని పురుడు వచ్చేందుకు సహకరించే పెద్ద నొప్పులకోసం ఆమె నిరీక్షిస్తోంది.

'ఏంటిసే—సెట్టుమీదాడికి యేడాది— సొట్టలో కుర్రనాగన్నకు—' అతడు ఆమె కడుపు తడిమాడు. ఆమెకు ఆ బాధలో కూడ కొంచెం సిగ్గు కలిగింది. ఆమె ముఖంలో సిగ్గు అతడు గుర్తించలేని నిషాలో ఉన్నాడు.

అసలు ఆమె సిగ్గుకంత ప్రాధాన్యం లేదు.

ఏ కలిగిన మహారాజు యింట్లోనో అయితే ఆ సిగ్గువిలువ యెర్రతామర పూవులు, ఆసిగ్గు ఖరీదు గులాబుజాములు. కాని ఆ రోడ్డు ప్రక్క అర్ధాకలి ప్రేగు లతో ఆకలి చావులతో? రోజులు వెళ్ల బుచ్చుకునేవాళ్ళ సిగ్గుకేమంత ప్రాధాన్యం లేదు—అనందం అసలే కాదు.

ఆరిపోయిన హారతిపళ్లెం దాచేసుకుంది పశ్చిమ దిక్కాంత. పన్నచీకటిపోయి వెన్నెల వచ్చింది—బాధలో కృశించిపోయిన మనిషి లోని ఆశలా.

'ఏటిసే! కుర్ర నాగన్నను గురించి తలుస్తున్నా వెంటే— నీకేటి బంగారం— నీ కడుపే బంగారం— నీకడుపే పంట— నాయాల్డి తినపోయినా నీ కడుపు పండక మానదే— దిగులు పడకె సేయ్—యిది నీ తత్వం... నాలుగువాళ్ళు నొప్పులడ్తే కాని పసవమవదే—' అతడు ఈ మాట లంటూ లేచి తూలుతూ తనగోని పట్టా మీద కొచ్చాడు. ఇంకా దగ్గరకు వస్తాడు కదాని యెదురుచూచిన కుక్కపిల్ల మొర గడం మొదలుపెట్టింది యజమాని కూర్చో గానే. మొరిగిన ధ్వనేకాని, మొరగడంలో శక్తిలేదు... ఉత్సాహం లేదు.

ఆమె కడుపులో జరుగుతున్న కదలి కకు మెలిదిరుగుతోంది.

నిద్రాణమైన జీవి చైతన్యం నింపు కొని అంధకారంలో నుండి యిక్కడకు— యేదో వెలుగుతుందని పోట్లు చింపుకొని బయటపడాలనే సంకల్పంతో తల్లిని మెలిదిప్పుతోంది.

'ఒలే రామా! ఆట్టే అరిశావంటే పీకనొక్కేత్తాను—జాగత్త— ఆ—' అతడు కుక్కపిల్లవైపు కసిరిచూచి పట్టామీద పడుకొన్నాడు.

ఆ కసురుకు కుక్కపిల్ల నోరుమూసే సింది. అదీగాక యజమానురాలి కదలికను గుర్తించింది కాబోలు జాలిగా చూస్తుండి పోయింది.

ఆమె అటూయిటూ పొరలుతోంది. అతడు గుర్తించే స్థితిలో లేడు. గుర్తించినా అలాంటి సమయాలలో మగాడికన్ను అడదే అక్కరకు వస్తుంది.

రోడ్డుమీద కార్లు సైకిళ్ళు రిక్షాలు వయ్యారినడకల జవరాళ్ళు, జవరాళ్ళ నడు ములమీద యువకుల చేతులు వెన్నెల కాంతిలో కదిలిపోతున్నాయి — ఆనందం కోసం— కాదు స్వార్థాన్ని కౌగలించు కొందుకు...

అతడు గొణుగుతున్నాడు. ఆమె పొరలు తున్నది. నాలుగు రోజులై తిన్నతిండి. అద యినా పసిడి ముత్యం కూలిచేసి, మొగుడికి తెలియకుండా పెట్టింది కనుక తింది. పసిడి ముత్యం పేరుకు పసిడేకాని, పేరులో యున్న ముత్యం అక్కడా లున్న మనిషి. పిల్లలంటే వల్లమాలిన ప్రేమ...... కాని గొడ్రాలు. తన పిల్లల్నే కన్నబిడ్డల్లా చూసుకొంటుంది. ఆ ప్రేమే తమను కలి పింది. ముత్యం పెంచిన పలుగురు బిడ్డలు గంగలో కలిసిపోయారు. ఊయలలో బిడ్డ కేడాది దాటింది. జారాదిష్టాలు దాట లేదు. రోగంతో తీసుకొంటున్నాడు. ముత్యా నిప్పులాంటి మడిసి. ముత్యంలాగానే మంచిది.

మొగుడు సంపాదించింది త్రాగుడుకే చాలదు. పైగా ముత్యం తెస్తే తింటాడు. నాలుగురోజులనుండి యే ఆధారంలేదు. కడు పులో కాళ్ళుపెట్టుకునున్నారు. ముత్యం పట్నంలోకి వెళ్ళింది. ఇంకా రావాలి. ముత్యమే ఆ కుటుంబాన్కి ఊపిరి. ముత్యం రావాలనే ఆశకన్న వస్తే యేదో ఒకటి తెస్తుందనే కోరికే వాళ్ళను నిరీక్షింప జేస్తోంది. కుక్క రోడ్డువైపు చూస్తోంది.

ఆమె పొరలుతోంది...కళ్ళల్లో చీకట్లు శరీరంలో నిస్సత్తువ... దానికితోడు కడు లోని పిల్లాడికి పాలు యివ్వాయాలి. కడు పులో పెరుగుతున్న ఆనందం తాలూకు బరువుకు ఆహారం అందించాలి. తన నెత్తురుకే బలం లేదు. ఇక ఆ జీవాలకేం బలం యివ్వగలదు.

అందులో ప్రసవ సమయం. స్త్రీకి జీవ న్మరణ సమస్య. ఆమె దొరలుతున్నది... కుక్క గొలుసు లాగుతున్నది. అతడు గొణుగుతున్నాడు.

'నాయాల్డి! యేడ తిరుగుతున్నాదో రానీ — డొక్క నాయల్చే సేత్తాను ... సత్తుంటే యీడ దానికేమక్కర్లేదూ గొడ్డుమోతు ముండ. యెంతేడ్సినా పిల్ల లుడ్తేగా ఆకట్టం తెలీడాన్కి. కొవ్వెక్కి నాయాల్డి తిర్గుతున్నదీ'—అతడు రోడ్డు మీది వెన్నెల్లోకి చూస్తున్నాడు. అదె మూలుగుతున్నది గొడ్డులా.

రోడ్డు కవతల బండరాయిమీద సిగ రెట్ యెర్రగ కాలుతున్నది — మండాలని యత్నిస్తున్నట్లు. సిగరెట్ త్రాగే మనిషి తాలూకు ముక్కు, కళ్ళు ఆ యెరుపు కాంతిలో అస్పష్టంగా కన్పడుతున్నాయి.

బండరాతిమీద రావిచెట్టు నీడ కదు తోంది—అది అతనికి, అతని భావి కార్య క్రమానికి మద్దతునిచ్చి భద్రతచే కూరుస్తోంది. అతని కనులు నిరీక్షణగ మారుతున్నాయి. గత నాలుగు రోజులనుండి నిరీక్షణలోనే అలిసిపోయిన అతని కనులు ఈ రాత్రి పట్టుదలగ ప్రకాశిస్తున్నాయి.

ఆ వాతావరణంలో ఒక రకమై

స్తబ్దత యేర్పడింది. ఆగుపడిపోతున్న శవం ముందు నిలబడిన మనుష్యుల ముఖాల్లో ప్రకృతిలో గంభీరవిషాదాలు పేరుకున్నాయి.

ఆమె బాధ భరించలేక చేతులతో కడుపు తడుముకుంటున్నది. అతడు యేం చేయలేక నిట్టూర్చుకుంటున్నాడు. కుక్క గొలుసులాగుతోంది. కాలిగ చూస్తుండిపోయింది. బండరాయిమీద 'సిగరెట్' నిర్విరామంగా వెల్గుతోంది.

ఆ స్వచ్ఛ వాతావరణంలో ఒక విధమైన సంచలనం లేవదీస్తూ ఆమె వచ్చింది. ఆమె వయస్సు ముప్ఫై లోపు. ఏ బంగారు ప్రతిమకో జీవం వచ్చి ఆ కట్టుదిట్టాలలో ఉండలేక పారిపోయి వచ్చినట్లుంది ఆమె తీరు.

ఆమె బంగారు శరీరానికి భగవంతుడు ప్రసాదించినది జలతారు చీరలు కాదు

# మనిషి...

సగం ఐట్ట. ఆమె నివాసానికి సౌధాలు కాదు రావిచెట్టు నీడ. పూరిగుడిసె కట్టుకుందుకైనా ఆమె జీవితం స్థిరమయినది కాదు సంచార జీవితం—

ఆమె వయ్యారానికి కల్పించని ఆ అదృష్ట దేవత విసిరినది పశుత్వంతో కామం తీర్చుకొనే మొగుడు—

ఆమె కనులలోని నిగనిగలకు విధి పెట్టినది దారిద్ర్యం కాటుక.

ఆమె వచ్చింది. రాక తప్పదు కనుక వచ్చింది. వచ్చింది కనుక అతడు చూశాడు. బండరాయిమీద సిగరెట్ ఆనందంగా చూసింది. కుక్కపిల్ల 'కుయ్ కుయ్' మంది. వస్తూనే ఆమె చుట్టూ పరికించింది.

ఈ నాలుగు రోజులనుండి తమకు నీడ కల్పించిన రావిచెట్టు. తన త్రాగుబోతు మావ...తన సవతి...తమ నాశ్రయించుకొని పెరుగుతున్న కుక్కపిల్ల. ఆమె కనులు రోడ్డుప్రక్క బండరాయిమీదకు మరిలాయి.

నిరీక్షణలో ఖర్చయిపోయిన వేడిని పూడ్చుకోవాలని అతడు మరొక సిగరెట్ వెల్గించుకుని గర్వంగా కాలుస్తున్నాడు. ఆమె దీర్ఘంగా నిట్టూర్చింది.

వెన్నెల రావికొమ్మలలోంచి భూమిమీద పెడుతున్న ముగ్గుమీద మూలుగుతున్న సవతి దగ్గర కొచ్చిందామె.

'ఏం అక్కా! నొప్పులొస్తున్నాయా బాగా!'—ఆమె అంది ప్రసవవేదన పడుతున్న ఆమె కడుపురాస్తూ... 'ఊ'—అందామె...

ముప్ఫయ్యేళ్ల పడుచు యెదలో రాయి దభాల్న పడింది. నిరాశగా ఆకాశం వంక చూచింది. ఇవేమీ పట్టనట్లు తెల్లగా, నీలంగా, యెర్రగా నక్షత్రాలు మెరుస్తున్నాయి. 'అందులో ఓ నచ్ఛత్రం ఈడకూడ పడరాదూ అట్టాగైతే యెంత బాగుండును' — అనుకుంది పడుచుగుండె.

వచ్చిన చిన్న యజమానురాలు ఎంతకూ తనవైపు రాకపోవడంతో కుక్కపిల్ల యేడుస్తున్నట్లు మొరిగింది.

'ఏరా రాముా! యింకా నిద్రోలేదా? తొంగోరా! నాయాల్డి! టీ అద్దరేత్రికో వత్తాది' — అంటున్నాడు అతడు లేచి నడుస్తూ.

ఇంకో రెండడుగులు వేస్తే రోడ్డుయెక్కి యెళ్లిపోతాడు. నిద్రరాని కండరాలకు నిద్ర తెప్పించే ఔషధం లభించే చోటుకు.

పడుచు గుండె దడదడ లాడింది. పరుగునవచ్చి — 'ఏం మావా! తిగిసినావ్ తొంగో'—అంది అతన్ని వెనక్కు నెట్టుకుంటూ.

'పోయే ముండా! పిద్దరట్టక సత్తుంటే—ఒశేయి నీ అప్పకు నాగన్న బుడతాడే. నీవాడుండే—ముత్తీ! దుడ్డేం తెచ్చావే'— అతడు పడుచును ముందుకు తోస్తూ తూలుతూ ఆమె మొల తడిమాడు.

ఆమె అదిరిపడింది. మొలలో రూపాయుంది. అవసరావిక్కి పనికొస్తుందని దాచింది తను. మావ కళ్లబడితే కష్టమని నప్పుడు కాకుండ ఉంటుందని కాగితంగా మార్చింది. — కాని పట్టుబడిపోయింది,

డాక్టర్ కబుర్లు

## మూర్ఛవ్యాధి - వైఖరులలో మార్పు

మూర్ఛ వ్యాధిని చూసి ఎందరో భయపడతారు ఇదొక అంటురోగం అన్నట్లు భావి



స్తారు. ఈ వైఖరిలో మార్పులు వస్తున్నాయి, ఇంకా రావాలి.

నేటికాలపు మందులు మూర్ఛవ్యాధికి బాగా గుణం ఇస్తున్నాయి. వీటి వలనూ లా భక్కువే.

కొందరు అంటారు, 'ఈ మందులు రోగంరాకుండా అరికడ్తాయి కాని దానికి కారణం అయిన లోపాన్ని నిర్మూలించవు' అని. నిజమే; కాని ఇందులో తప్పేముంది. ఒకసారి భోజనంచేస్తే ఆకలిపోతుందా?

అతిమూత్రవ్యాధి ఉన్నవారు ఎప్పుడూ మందు పుచ్చుకుంటూనే ఉండాలి. గుండెజబ్బు ఉన్నవారూ అంతే. కాఫీ, సిగరెట్టు - అన్నీ మత్తుమందులే కదా?

మూర్ఛవ్యాధిని చూసి భయపడనవసరం లేదు, అసహ్యించుకోనవసరం లేదు.

హెచ్. ఎల్. హార్ష్‌పోక్

(కాపీరయిటు)

తప్పించుకోవాలనుకుంటుండగానే అతడు జేబులో కాగితం బయటకు లాగాడు.

'నాయాల్ది! రూపాయే. కావే...అమ్మ యెట్టుకుండా తాగొచ్చు — మా మంచి ముత్తి లే' — అని వెకిలిగ నవ్వుతూ అతడు రోడ్డు కెక్కేశాడు. బండరాయిమీద సిగరెట్ ఆనందంగ మండుతోంది. పడుచు గుండెలో దిగులు. ఏమీ చేయలేని నిస్సహాయత. బండరాయివైపు చూచింది — 'పగ బట్టిన తాచుపాములా సిగరెట్ పొగ బుసలుగొడ్తున్నట్లుంది. పగబట్టిన తాచు దేన్నిబడితే దాన్ని కరవదు. తను కోరిన మనిషినే కాటువేస్తుంది. అలాగే కోరిక పగబట్టిన కాలనాగు.

ఇంతలో ఊయలలోని బిడ్డ సిరసంగ యేడుపు మొదలుపెట్టింది. పడుచు పరుగున అటుపోయి ఊయల అటుయిటు కదుపుతూ లోపల బిడ్డను చూచింది — ఏవో కబుర్లు చెప్పింది.

కబుర్లతో కాలం గడుస్తుందికాని కడుపు నిండదు. నిండని కడుపు కాలాన్ని దొర్లించదు. ఆమెకు విసుగుకన్న యేడుపు యెక్కువవుతోంది.

పడుచు తన శరీరం; శరీరంలోని నిమ్నోన్నతాలు చూసుకొంది. ఎక్కడా బింకం చెడని మాంసపు ముద్దలు — ఊయల్లో బిడ్డ చూపుతున్న ఆహారం నిల్వలు.

తనకా భాగ్యం లేదు. తల్లి కడుపు నుండే పుట్టినా తనకు కన్న తల్లి అనే అదృష్టం లేదు. పడుచు తన రొమ్ములు బలంగా నొక్కుకుంది.

బిడ్డ పోరుపెట్టి యేడుస్తున్నది. కుక్క 'కుయ్ కుయ్'మని అరుస్తున్నది. ఆమె గొడ్డులా మూలుగుతున్నది. పడుచు ఊయల ఊపుతూ బండరాయి వైపు చూచింది. సిగరెట్ అక్కడలేదు. ముందుకు వస్తోంది. అలా యెందుకు రోడ్డుదాటి వస్తోందో పడుచుకు తెలుసు.

సిగరెట్ కుక్కపిల్ల దగ్గర ఆగింది. ఒంగొని యేదో క్రింద పెట్టింది. కుక్కపిల్ల కరకరలాడిస్తూ తింటోంది. సిగరెట్ ఊయల దగ్గర కొస్తోంటే పడుచు గుండె దడదడలాడుతోంది. సిగరెట్ ఆమె దగ్గరగా వచ్చి క్రిందపడి కాలిక్రింద నలిగి పోయింది. అతడు జేబులోంచి బిస్కట్లు రెండుతీసి ఊయల్లో బిడ్డకు పెట్టాడు. బిడ్డ యేడుపు మానింది కాని వెక్కిళ్లు వస్తున్నాయి.

అతడు మరికొన్ని బిస్కట్లు తీసి పడుచు కిచ్చి ప్రసవవేదన పడుతున్న ఆమె కిమ్మన్నాడు. ఆశ్చర్యంగా పడుచు ఆ బిస్కట్లు ప్రసవ వేదన పడుతున్న ఆమె చేత తినిపించింది. అతడు సిగరెట్ వెలిగించుకొని రావిమాను కావలి వైపుకు నడిచాడు. కూర్చున్నాడు. పడుచు అక్కడకు వచ్చింది.

'మీ సాయానికి యెన్నో దండాలు' — అంది పడుచు. అతడు నవ్వి — ఆమె పమిట లాగాడు. ఆమె కుంచించుకు పోయింది.

అతడు జేబులోనుండి పది కాగితం తీసి గాలిలో ఆడించాడు.

'అంతే' — ఆమె యేమనుకుందో? తిరుగు ప్రశ్నవేసింది. అతడు మరొక పది కాగితం తీశాడు. ఆమె నవ్వింది. కాదు వికారంగా పళ్లు చూపింది. ఒళ్లు విరిచింది.

వెలకట్టలేని ప్రకృతి ఆనందాన్ని వెల కట్టి ఆమె అవసరాన్ని ఆసరాగా తీసుకొని యీ నాలుగు రాత్రులనుండి ఆమె పొందుకోసం తపిస్తున్న అతడు ఆమె



## లిట్‌క్విజ్ నం 57 – 18 క్లూలు

సేవ కావలసినప్పుడు మరియు కో[illegible] మాత్రమే ప్రశంసాపాత్రమౌతుంది

2. [illegible] దీనినిగురించి ప్రతిఒక్కరూ సలహా ఇచ్చేందుకు / వాదించేందుకు సిద్ధపడతారు.

3. ప్రతియుగము/వీరగాథ తన నాయకులను కలిగి యుంటుంది. వారు తన స్వీయ దృష్టిలో గతించినవారందరికంటె గొప్పవారే.

4. శ్రీమంతవంశం/ధనం ఈనాడుసహితం కొంతమేరకు గౌరవాన్ని కలిగిస్తుందనే సత్యాన్ని నిరసించుట నిష్ప్రయోజనం.

5. ఎక్కువమంది జనులకు పూర్తిగా కార్యము విరమణ/పరివర్తన సంభవనీయమైన అత్యంత చెడ్డ విషయం.

6. మనుష్యుడు నిర్భయుడు/అమరుడు.

7. పారిశ్రామిక క్రాంతియొక్క చాల గట్టి సామాజిక ప్రభావములలో ఒకటి జనాభా యొక్క సాంద్రత/చలనశక్తిలో వృద్ధియే.

8. ఏదైనా నిర్ధారిత విషయంపట్ల భావుక/యుక్తివిరుద్ధ యోచనాపద్ధతి యొక్క వికాసమందు ఇతిహాసం ఒక మహత్వపూర్ణ భాగమైయున్నది.

9. ఇతర జీవిత వస్తువులవలెనే మానవ ప్రకృతియొక్క కేంద్రీయ విజ్ఞానం లాలస్ / వికాస్ అయివున్నది.

10. నిజమైన వినమ్రత/సజ్జనతయొక్క సారం స్వార్థ ఉపేక్ష.

11. మనుష్యుడు అనిశ్చితరూపంలో జిజ్ఞాసు/అన్వేషకుడు అయివున్నాడు.

12. జనులు స్వతంత్రము / ప్రేమను కోల్పోయినప్పుడు వారు ప్రేరణ శక్తిని కోల్పోవుదురు.

13. ఏ మనుష్యుడు జీవనంపట్ల తన సర్వస్వమును సమర్పణ చేస్తాడో అతడిని స్వయంగా జీవనం/ప్రేమ నిరసించదు.

14. ఏదైనా సమస్య నైతిక/రాజనీతిక ప్రశ్న అయినయెడల అది సామాన్యంగా చాల తీవ్రమైన అభిప్రాయాలకు గురియౌతుంది.

15. సమయం పెద్ద మరియు గాఢ శూన్యతను కల్పిస్తుంది. మరి దానిలో దేశములు / ధర్మములు మరియు జాతులు పడిపోతాయి.

16. సర్వశ్రేష్ఠ కవిత / నీతి దీర్ఘకాలమందు అత్యధిక సంఖ్యాకులకు ప్రీతికర మౌతుంది.

17. మానవునిలో గల సర్వవ్యాపక న్యూనత ఏమనగా అతడు ఏ వస్తువునైనా దానిపట్ల వంచితుడు గాకుండా వున్నంతవరకు దానిని లెక్కచేయుడు/వాంఛించడు.

18. మానవ అదృష్టం, అతి తీవ్ర జగడం / ఉత్కంఠామార్గమును అనుసరించు చున్న యెడల నిరుత్సాహ మరియు నిరాశా యుతంగా అంతమై తీరుతుంది.

## No. 57: 18 CLUES

(1) Advice / Service is only appreciated when it is wanted and requested.

(2) Education is something everyone is ready to Advise / Argue about.

(3) Each Age / Epic has its own heroes, who in its own eyes are greater than all that went before.

(4) It is no use denying the fact that Birth / Wealth, even today, commands some measure of respect.

(5) To most people, a complete Cessation / Change of activity is the worst thing that can happen.

(6) Man is Dauntless / Deathless.

(7) One of the most striking social effects of the industrial revolution has been the increase in Density / Mobility of the population.

(8) History is an important component in the developement of Emotional / Irrational thinking on a given topic.

(9) The central law of human nature as of other living things is Greed / Growth.

(10) The essence of true Humility / Nobility is neglect of self.

(11) Man is endlessly Inquisitive / Inventive.

(12) When men lose Liberty / Love they lose motivation.

(13) Life / Love cannot deny itself to the person who gives life his all.

(14) When an issue becomes a Moral / Political question, it generally draws very intense opinions.

(15) Time causes large and deep vacuities, down which Nations / Religions and races descend.

(16) The best Poetry / Policy is that which in the long run pleases the greatest number.

(17) It is a universal failing in man that he does not Value / Want a thing until he has been deprived of it.

(18) The human lot is bound to end in disappointment and despair if it pursues the path of passionate Warring / Yearning.

గమనిక: ఈ క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకోబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు తెరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫీషియల్ సొల్యూషన్ తో లిట్‌క్విజ్ పేజీలో ప్రచురించబడును.

## మనిషి...

విష్టంవచ్చినట్లు అనుభవించాడు.

'ఈ దరిద్రంలోపడి చావకపోతే మెయిను బజారులో గది తీయించి యిస్తాను అక్కడుండకూడదూ — నీకు మహారాజభోగం వస్తుంది' అతడు ఆమెని ముద్దుపెట్టుకుంటూ అడిగాడు.

ఆమె శుష్కంగా, అయిష్టంగా నవ్వింది. అతడు లేచాడు. ఆమె బట్ట సర్దుకుంది. అతడు సిగరెట్ వెలిగించుకున్నాడు.

'ఏం చెప్పవుకాదేం? —'అతడు రెండ పదులు ఆమె చేతిలోపెట్టి అడిగాడు. ఆమె ఆ బహుమానం చూచి నవ్వుకొంది.

'నాలుగు నాళ్లుగా తిండిలేదు. సంపాదించింది మావ త్రాగుడుకే అయిపోద్ది... నాయువ్వ పురిటి సమయం. ఇప్పుడు డుడ్డు కావాలి. ఈ యెధవ పనికి దిగను' అందామె ముఖం చేతులలో దాచుకొంటూ. అతడు ఆమెను ఆఖరుసారిగా ముద్దుపెట్టుకున్నాడు.

'నాయాల్ది! ఆహా యెధవ యేషాలేసేయిలా బలిసింది— ఛావ్‌లంజా!' — అంటూ ఇక్కడకు వచ్చిన అతడు లేని బలం తెచ్చుకొని కర్ర విసిరాడు. ఆ కర్ర సిగరెట్ ఆసామీ మదురుకు తగిలింది.

'అబ్బా!'—అంటూ నేలమీద బోర్లా పడ్డాడు. అతణ్ణి పట్టుకోవాలని పడుచు ప్రయత్నించడంలో రూపాయి కాగితాలు క్రిందపడ్డాయి. అతడి మదురునుండి కారిన రక్తం ఆకాగితాలమీద పడింది ఆమె కాగితాలు తీసుకొనే లోపల—'అబ్బా!'అంటూ గోనిపట్టాలమీద ఆమె చివరిసారిగా బిగ్గరగా అరిచి దీర్ఘంగా మూల్గింది. పడుచు అటు చూచింది.

చైతన్యం నింపుకొన్న బిడ్డ రక్తపు మడుగులో పొర్లాడుతూ జీవయాత్ర కుప క్రమించాలనే ధ్యాసతో కేరుమంది.

రక్తం మడుగులో బిడ్డ
రక్తంతో తడిసిన డబ్బు

ఆమె అటు వెళ్లింది. అతడు డబ్బు తీస్కొని తూలుతూ రోడ్డు దాటుతున్నాడు.

వెన్నెల్లో నగరం వెలిగిపోతోంది.

మహానగరంలో వెన్నెల వెలిగిపోతోంది.